క్లుప్తంగా

గంగమ్మతల్లికి బోనాలు



ప్రత్యేక అలంకారంలో అమ్మవారు

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయాలని ఆదివారం వేలాది మంది భక్తులు తరలివచ్చారు. భక్తుల కోసం ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఈఓ రవీంద్రరాజులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించారు. పూజారులు ఆదిమూలం వంశీయులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నల్ల గంగమ్మకు ప్రత్యేకపూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

సంబేపల్లె : మండల కేంద్రంలోని శ్రీ దేవర రాయి నల్లగంగమ్మ ఆలయంలో ఆదివారం అర్చకులు విశేషపూజలు నిర్వహించారు. వేపాకులతో ఆలయ ప్రాంగణమంతా శుద్ధి చేశారు. అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా తిరునాల

పెనగలూరు : మండలంలోని సింగనమల గ్రామంలో ఎల్లమ్మ తిరునాల అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన జాతర



భక్తులను ఆకట్టుకున్న చాందినీ బండ్లు

సంబేపల్లె : మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లె సమీంలో వెలసిన శ్రీ మంచాలమ్మ,పిఎన్‌కాలనీ గ్రామంలోని మినమరెడ్డిగారిపల్లె గంగమ్మ, శెట్టిపల్లె పంచాయతీ దొడ్డిసిద్దయ్యగారి పల్లె సమీపంలో రడబేరి గంగమ్మల జాతరలు ఆదివారం ముగిశాయి. మొక్కుబడులు తీరిన భక్తులు చాందినీబండ్లను ఆలయాల చుట్టూ తిప్పారు. సంతానం లేని వారు అమ్మవారి వద్ద వరపడ్డారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వైభవంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట



పూజల్లో పాల్గొన్న భక్తులు

రాజంపేట రూరల్ : మండల పరిధిలోని కే బోయినపల్లిలో గల చౌడేశ్వరీఆలయంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్ట ఆదివారం బొమ్మిశెట్టి జయరామయ్య నిర్వహించారు. బొమ్మిశెట్టి నారాయణయ్య, చిన్నక్కల జ్ఞాపకార్థం కుమారుడు జయరామయ్య దాదాపు రూ.5 లక్షల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయించారు. మూడు రోజుల నుంచి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కల్లె మణి, బొమ్మిశెట్టి వెంకటేష్‌ల ఆధ్వర్యంలో వేద పండితులు హోమాలు, అభిషేకాలు జరిపారు. ఆదివారం నవగ్రహ ప్రాణ ప్రతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శ్రీ చౌడేశ్వరి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక




వెంకటేశ్వర్లు, విజయభాస్కర్

రాయచోటి అర్బన్ : పట్టణంలోని కొత్తపేట రామాపురంలో గల శ్రీ చౌడేశ్వరి దేవస్థానం పాలకవర్గం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. తొగటవీర క్షత్రియ సేవా సంఘం అధ్యక్షుడు మొడెం వీరాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఆలయకమిటీ నూతన అధ్యక్షుడిగా మార్కాపురం వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా శిబ్యాల విజయభాస్కర్, కోశాధికారిగా బొమ్మల వెంకటరత్నం, గౌరవ అధ్యక్షుడుగా పురం బాలాజీతో పాటు ఉపాధ్యక్ష,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అంజనీపుత్రుడికి జేజేలు

రాజంపేట టౌన్ : నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆంజనేయ స్వామి, మండల పరిధిలోని వైబీఎన్‌పల్లెలోని వినాయక అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో, వరదయ్యగారిపల్లెలో హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు.దేవదాయశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో అంజనేయ స్వామి ఉత్సవ మూర్తిని పురవీధుల్లో ఊరేగించారు. వరదయ్యగారిపల్లెలో అక్కడి భక్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

స్వామివారికి ఆకేపాటి పూజలు

రాజంపేట రూరల్ : హనుమాన్ జయంతిని ఆదివారం మండలంలో నిర్వహించారు. ఆర్ బుడుగుంటపల్లి పంచాయతీ రేణింతల గ్రామంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, గ్రామ సర్పంచ్, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి మామ అయిన ఓబులం చిన్న వెంకటసుబ్బారెడ్డి(చిన్నిరెడ్డి)ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి వీరాంజనేయస్వామికి అభిషేకం నిర్వహించారు.

అన్నదానం

సిద్దవటం : మండలంలోని కనుమలోపల్లె గ్రామ సమీపంలో వేలసిన పర్వతగిరి దక్షిణముఖ అంజనేయ స్వామి ఆయలం వద్ద ఆదివారం హనుమత్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లక్షుమ్మయ్య ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని గాండ్లవీధిలోని అంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బొజ్జవారిపల్లెలోని 20 అడుగుల ఆంజనేయస్వామికి ఆకుపూజ, క్షీరాభిషేకం నిర్వహిరచారు.



రాయచోటిటౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్, బీజేపీ నాయకులు

ఓబులవారిపల్లె మండలంలో..

ఓబులవారిపల్లె : హనుమజ్జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా స్వామివారి ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముక్కావారిపల్లెలోని అభయాంజనేయ స్వామికి ఉదయం నుంచే భక్తులు తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు ముక్కా రూపానంరెడ్డి భార్య వరలక్ష్మి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ముక్కా సాయివికాస్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. పెద్దఓరంపాడులోని శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త పోలి నందకూమార్‌రెడ్డి భక్తులకు అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేశారు.రాష్ట్ర బీసీ సెల్ నాయకులు , మాజీ ఎంపీపీ తమ్మెద తిరుపాల్ పాల్గొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు, తమ్మెద గీత, జరుగు నారాయణరెడ్డి, వీ జయప్రకాష్‌రాజు, నాగ రాజరెడ్డి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

చిట్వేలి మండలంలో..

చిట్వేలి: మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిట్వేలి-రాపూరు ప్రధాన రహదారిలో రాజుకుంట క్రాస్ రోడ్డు సమీపంలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. తిరుపతి జిల్లా డక్కిలి శ్రీమూర్తి బృందం వారు హరేరామ భజన చేశారు. రాత్రి బెల్లంకొండ కోటయ్య బృందం, చిలకలూరిపేట వారితో భక్త చింతామణి నాటకాన్ని ప్రదర్శించారు. తిమ్మాయపాలెం క్రాస్ రోడ్డువద్ద హనుమాన్ విగ్రహం వద్ద జరిగిన పూజల్లో రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

పుల్లంపేట: మండల పరిధిలోని అనంతంపల్లి వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామికి ఆదివారం డీ వెంకటనారాయణరెడ్డి, రాజమ్మ దంపతులు పాలాభిషేకం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.



రాజంపేట టౌన్ : ప్రత్యేక అలంకరణలో ఆంజనేయ స్వామి

రాయచోటిలో ర్యాలీ..

రాయచోటిటౌన్ : పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జనగనీయకుండా రూరల్ సీఐ లింగప్ప, ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్ రఫీ, చిన్నమండెం ఎస్ఐ రమేష్ బాబు బందో బస్తు నిర్వహించారు.

రామాపురం: మండలంలో హనుమజ్జయంతివేడుకలు ఆదివారం నిర్వహించారు. సుద్దమళ్ల గ్రామం ఓబుల్‌రెడ్డిగారిపల్లెలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



రైల్వేకోడూరు అర్బన్: పూజలందుకొంటున్న బొజ్జవారిపల్లి 20 అడుగుల ఆంజనేయ విగ్రహం

అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నాగబసిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.

సంబేపల్లె మండలంలో..

సంబేపల్లె : హనుమాన్ జయంతిని ఆదివారం సంబేపల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలోఅర్చన, అభిషేకాలు జరిపారు. వీరాంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. హనుమాన్‌చాలీసా, సుందరకాండ పారాయణం చేశారు.

చిన్నమండెం : మండల వ్యాప్తంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమజ్జయంతి వేడుకలను ఆదివారం భక్తులు నిర్వహించారు. స్వామి వారి మూలవిరాట్‌ను పలు రకాల పుష్పాలతో అలంకరించారు. ఆకు పూజ నిర్వహించారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.



రాజంపేట రూరల్: వీరాంజనేయస్వామికి అభిషేకం చేస్తున్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, చిన్నిరెడ్డి



చిట్వేలి: తిమ్మాయపాలెం క్రాస్ రోడ్డువద్ద పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రామాపురం: పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి



పెద్దఓరంపాడు: పూజల్లో పాల్గొన్న రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తమ్మెద తిరుపాల్

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె : రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిచాలనే లక్ష్యంతో నూతన విద్యుత్ సబ్‌స్టేన్‌లను ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల పరిధిలోని గోబ్బురువారిపల్లె గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణ కోసం భూమిపూజ నిర్వహించారు. ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు,ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, రాష్ట్రా బీసీ సెల్ నాయకులు తమ్మెద తిరుపాల్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విలేకరులతో మాట్లాడుతు సీఎ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు తొమ్మిదిగంట విద్యుత్ అందిస్తున్నారని తెలిపారు.అవసరాలు పెరుగుతుండంతో ఇందుకు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు హయంలో వ్యవసాయం దండగ అన్నాడని గుర్తు చేశారు. మన ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నాట్లు చెప్పారు.విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహకారంతో రైల్వేకొడూరు



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న విప్ కొరముట్ల శ్రీనివాసులు తదితరులు

నియోజవర్గంలో బాలపల్లె, బాలిరెడ్డిపల్లె, తల్లెంవారిపల్లె, గోబ్బురువారిపల్లె, రెడ్డివారిపల్లెలకు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయడం హర్షణీయమని అన్నారు. నేడు రైల్వేకోడూరు నియోజవర్గంలో బాలపల్లె, గోబ్బురువారిపల్లె విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మూడుకోట్ల రూపాయల వ్యయంతో నిర్మించును న్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, రాష్ట్రా బీసీ నాయకులు తమ్మెద తిరుపాల్, సర్పంచ్‌లు తమ్మెద గీత, జరుగు నారాయణరెడ్డి, పోలి పాపిరెడ్డి, ఆళ్ల ఈశ్వర, విత్యుత్ శాఖ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏడీఈ భాస్కర్ రావు, ఏఈ కిరణ్ కూమార్, మాజీ సర్పంచ్ ఎనుగుల శేషయ్య, స్థానిక వైఎస్సార్ పార్టీ నాయకులు ఎస్ ప్రతాప్, శివారెడ్డి ,ఏనుగుల జగన్ పోలి ప్రుశికేష్ రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, శంకర, ఆశోక్, కిరణ్‌కూమార్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా జగనన్న పాలన

రైల్వేకోడూరు అర్బన్ : రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని ప్రభుత్వ విప్ కొరముట్లశ్రీనివాసులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని కూరగాయల మార్కెట్‌కు రూముల నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాడ్డాక పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రధాన రహదారి సుందరీకరణకు చర్యలు తీపుకున్నామని తెలిపారు. ప్రజలకు సౌకర్యంగా ఉండడానికి మార్కెట్ నిర్మాణాన్ని ప్రారంభించామని వివరించారు. అలాగే బాల్‌పల్లిలో నూతనంగా 33-11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివ సాయి, రాష్ట్ర టూరిజం డైరెక్టర్లు సాయికిషోర్‌రెడ్డి, మండలనాగేంద్ర, జిల్లా టూరిజం డైరక్టర్ గుంటిమడుగు సుధాకర్‌రాజు, పట్టణకన్వీనర్ సీహెచ్‌రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

రాయచోటి అర్బన్ : జూన్ మాసంలో రాయచోటిలో జరిగే గిరిజనసమాఖ్య 3వ రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గస భ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్రమహాసభల పోస్టర్లను సీపీఐ, గిరిజన సమాఖ్యనేతలతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న హక్కులు, సమస్యలపై గిరిజన సమాఖ్య పోరాడుతోందన్నారు. జూన్ 27 నుంచి 30వతేదీ వరకు రాయచోటిలో గిరిజన సమాఖ్య రాష్ట్రమహాసభలను నిర్వహించాలని తీర్మానించినట్లు చెప్పారు. నాలుగురోజుల పాటు నిర్వహించే మహాసభలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, ఏపి గిరిజనసమాఖ్య జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ నాయక్, ఉపాధ్యక్షుడు అశోక్, లంబాడిహక్కుల పోరాట సమితి నేత శంకర్‌నాయక్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సాంబశివ, రైతుసంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శివరామ క్రిష్ణ దేవరా, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఐ, గిరిజన సమాఖ్య నాయకులు

గాండ్ల విద్యార్థులకు ప్రోత్సాహకాలు

మదనపల్లె : అఖిల గాండ్ల తెలికుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గ్రోసు గోపాలయ్య మెమోరియల్ గోల్డ్ మెడల్‌తో పాటుగా ప్రోత్సాహక, సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటరమణ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో అధిక మార్కులు సాధించిన గాండ్ల విద్యార్థులు ఈనెల 22వ తేదీలోపు మార్కుల వివరాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి జిల్లాలో పదోతరగతి, సీనియర్ ఇంటర్మీడియట్ టాపర్లలో ఒకరికి గోల్డ్‌మెడల్, నగదు ప్రోత్సాహకం, మెరిట్ సర్టిఫికెట్ అందిస్తామన్నారు. ముగ్గురికి మెరిట్ సర్టిఫికెట్‌లు, మొమెంటోలు ప్రదానం చేస్తామన్నారు. జూన్ 4 ఆదివారం నెల్లూరులో జరిగే అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక వర్గ సమావేశంలో బహుమతి ప్రదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన గాండ్ల విద్యార్థులు తమ దరఖాస్తులను జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటరమణ వద్దకు చేర్చాలన్నారు.

మూఢనమ్మకాలతో దేశాభివృద్ధికి ఆటంకం

రాయచోటి అర్బన్ : మూఢనమ్మకాలతో దేశాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని జనవిజ్ఞాన వేదిక(జేవీవీ) డైట్ అధ్యాపకుడు అసదుల్లాబాషా అన్నారు. ఆదివారం జేవీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవివినోదం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తుందన్నారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసులు జంతుశరీర భాగాలను ప్రదర్శిస్తూ వాటి పనితీరును విద్యార్థులకు వివరించారు. అనంతరం డైట్ విద్యార్థినులు హజీరా, రియా బాబ, ఆయేషాలు పిల్లల్లో భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన ఆటలను వారితో ఆడించారు. కార్యక్రమంలో జేవీవీ మండలశాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, వైద్యులు శ్యామ్‌సుందర్‌రెడ్డి, కీర్తిరెడ్డి, జెవివినేతలు రామయ్య, రెడ్డిముని, సుధాకర్, రామచంద్రారెడ్డి, బయారెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రాజంపేట రూరల్: జైభారత్ ఏపీ ఎస్సీ పోరాట వేదిక ఉపాధ్యక్షుడు పందికాళ్ల జయరాం ఆధ్వర్యంలో ఆదివారం ''జైభారత్ సామాజిక విప్లవ రణభేరి''సమావేశం ఆర్అండ్‌బీ లో నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ పోరాట వేదికలకు నూతన కమిటీని ఏన్నుకున్నారు. ఎస్సీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షుడిగా కొమ్మా యల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా రేపల్లి మురళీధర్, ఉపాధ్యక్షుడిగా బి. హరినాథ్, ఎల్ జయరాం, ఎల్ మనోజ్, మోడీ, రామ్మోహన్, కార్యదర్శులుగా శ్రీను, ఎం.పూర్ణరావు, జీ రేవంత్, ఎల్ బాబు, సుధాకర్, కె ప్రసాద్‌లను, బీసీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షుడిగా కేసారపు శివ, ప్రధాన కార్యదర్శిగా పంగులూరి అశోక్, కార్యదర్శులుగా ఆర్ నాగార్జున, కే హరికృష్ణలను ఎన్నుకున్నారు. ఎస్టీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షుడిగా మోడీ నాగేశ్వరనాయక్, ప్రధాన కార్యదర్శిగా టీ శివ,ఉపాధ్యక్షులుగా బాలాజీలను ఎన్నుకున్నారు. సమావేశంలో జైభారత్ జాతీయ కార్యదర్శి లోకనాథ్, ఉపాధ్యక్షులు కే వంశీ, తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం: ఒకరి అరెస్టు

పెద్దమండ్యం: నాటుసారా స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. మండలంలోని రామానాయక్‌తండా పంచాయతీలోని బండకిందతండాలో నాటుసారా తయారీ, విక్రయాలు జరుగతున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో తండాకు చెందిన వశేనాయక్ వద్ద 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

మాతమ్మ జాతరకు రూ.5లక్షల విరాళం

రాజంపేట : రాజంపేట పటణం నందు సాతుపల్లి గ్రామంలో ఉన్న అరుంధతి వాడలో నిర్వహించబోయే మాతమ్మ జాతరకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెళ్ల వేణుగోపాల్‌రెడ్డి రూ. 5 లక్షల విరాళాన్ని ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం చెక్కును జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు సత్యాల రామకృష్ణ, రాజంపేట మునిసిపల్ కౌన్సలర్ మౌనికలకు అందజేశారు. ఈ సందర్భంగా తంబెళ్ల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ..మాతమ్మ గుడి అభివృద్ధికి తన వంతు సహకారం అదిస్తానన్నారు. గ్రామపెద్దలు అయనను సత్కరించారు. అనంతరం ఆయన మాతమ్మను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్టా చంద్రశేఖర్, సత్యాల జయప్రకాష్, వెంకట స్వామి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



రూ. 5 లక్షల చెక్కును అందజేస్తున్న తంబెళ్ల వేణుగోపాల్‌రెడ్డి

రెడ్డెమ్మకొండపై భక్తుల రద్దీ

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన శ్రీ రెడ్డెమ్మతల్లి ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆదివారం ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సంతనాన్ని ప్రసాదించే చల్లని తల్లిగా ప్రసిద్ధిపొందిన అమ్మవారి ఆలయానికి వేకువజాము నుంచే భక్తుల సందడి మొదలైంది. ఆలయకింది భాగంలోని దిగువ తొట్లివారిపల్లెలోని కోనేట్లో పవిత్ర స్నానమాచరించిచారు. అమ్మవారి ఎదుట సంతాన కోసం వరపడ్డారు. మొక్కులు తీరిన భక్తులు బంగారు, వెండి, చీరెసారెలతో మొక్కులు చెల్లించుకొన్నారు. పలువురు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించారు.

అంతర్ పంటలతో అధిక ఆదాయం



పకృతి వ్యవసాయాన్ని పరిశీలిస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర మహిళా బృందం

వాల్మీకిపురం: ప్రకృతి వ్యవసాయ సాగులో అంతర్ పంటలు సాగు చేయడం వలన దిగుబడితో పాటు అధిక ఆదాయం పొందవచ్చునని రైతు సాధికార సంస్థ రాష్ట్ర ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రాజేష్, వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ యశోదమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని చింతపర్తిలో సాగు చేసిన ప్రకృతి వ్యవసాయ సాగును మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 30 మంది మహిళా రైతుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మహిళా బృందం సభ్యులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రకృతి సాగులో 30 రకాల అంతర్ పంటల సాగు వలన నిత్యం నాణ్యమైన దిగుబడులతో పాటు అధిక ఆదాయం పొంద వచ్చునని సూచించారు. భూమి పైన జీవ వైవిధ్యం, భూమి లోపల రకరకాల వేరు వ్యవస్థ ద్వారా అనేక రకాల సూక్ష్మజీవులు ఉత్పన్నమౌతాయని, తద్వారా మొక్కకు కావాల్సిన పోషకాలు సంవృద్ధిగా అందుతాయని వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది స్వాతి, శ్రీనివాసులు, పెద్ద రెడ్డెయ్య, రెడ్డిబాషు, హేమలత, హరినాథ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నందలూరు జెడ్పీహెచ్ఎస్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 1977-82 బ్యాచ్ విద్యార్థులు

నందలూరు(రాజంపేట) : నందలూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1977-82 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరిగింది. షబ్బీర్ ఆధ్యక్షతన జరిగిన సమావేశానికి పలు ప్రాంతాల నుంచి 75 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి విద్య బోధించిన గురువులను సత్కరించారు.విద్యార్థి దశలో వారి అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి 1977-82 మధ్యకాలంలో పనిచేసిన గురువులు, విద్యాన్ డాక్టర్ గానుగుపెంట హనుమంతరావు, ఎం. కుళ్లాయిరెడ్డి, పి. వెంకటరెడ్డి, సాంబయ్య, జి.వి. కృష్ణయ్య, చెంచు నాగయ్య హాజరయ్యారు. విద్యార్థులను ఆశీర్వదించారు. మొల్ల సాహితి పీఠం అధ్యక్షుడు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహిత విద్యాన్ డాక్టర్ గానుగుపెంట హనుమంతరావు మాట్లాడుతూ..నందలూరు పౌరాణికంగా, చారిత్రకంగా సాహిత్య రంగాలతో ఎంతో ప్రసిద్ధి చెందింది. నందలూరులో జన్మించడం, నివసించడం, చదువు కోవడం, ఉద్యోగం చేయడం, అదృష్టం అన్నారు. నందలూరు శ్రీ సౌమ్యనాథుని మహిమలు అపూర్వమైనవన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.



గానుగుపెంట హనుమంతరావును సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు